బోథ్ ఎంపీవోగా అతుల్ కుమార్

బోథ్, డిసెంబర్ 12 : బోథ్ మండల పంచాయతీ అధికారిగా అతుల్ కుమార్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఎంపీవోగా పని చేస్తున్న జీవన్ రెడ్డి ఇంద్రవెల్లికి బదిలీపై వెళ్లారు. భీంపూర్ ఎంపీవోగా పని చేస్తున్న అతుల్ కుమార్ ఇక్కడికి బదిలీపై వచ్చారు.

ముగిసిన ధాన్యం కొనుగోళ్లు

సోన్, డిసెంబర్ 12: మండలంలోని గంజాల్, పాక్‌పట్ల, సోన్‌లోని పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోళ్లు పూర్తయ్యాయని పీఏసీఎస్ చైర్మన్ అంపోలి కృష్ణప్రసాద్‌రెడ్డి తెలిపారు. ఖరీఫ్‌లో రైతులు సాగు చేసిన వరి పంటను సన్న, దొడ్డు రకాలను కొనుగోలు చేశామన్నారు.

పల్లకీ శోభాయాత్ర

ఇంద్రవెల్లి, డిసెంబర్12 : గజానంద్ మౌళి ఉల్లేఖన దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలో భక్తులు పల్లకీతో శోభాయాత్ర నిర్వహించారు. గురువారం మహర్షి మాతంగ్ రుషీ గురుశ్రీ పరమహంస సద్గురు గజానంద్ మౌళి మహారాజ్ భక్తుల ఆధ్వర్యంలో మండల కేంద్రంలో పల్లకీతో శోభాయాత్ర, పాదయాత్ర నిర్వహించారు. మహారాష్ట్రలోని యావత్‌మల్ జిల్లాలోని కసోలా(దేవ్)పుసద్ వరకు పల్లకీతో పాదయాత్రగా వెళ్తున్నట్లు భక్తులు తెలిపారు.

సమస్యల పరిష్కారానికి కృషి

ఎదులాపురం, డిసెంబర్ 12 : విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని మావల విద్యుత్ శాఖ ఏఈ జనార్దన్ రెడ్డి అన్నారు. గురువారం మావల మండల కేంద్రంలోని కొత్త వాడలో కేవీఏ 63 ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేశారు. లో వోల్టేజీ సమస్య పరిష్కారం కోసం ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నూతన ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేసినట్లు ఏఈ పేర్కొన్నారు. ఆయన వెంట సిబ్బంది సతీశ్ రెడ్డి, మల్లేశ్, నజీర్ ఉన్నారు.

యువకుడి రక్తదానం

ఎదులాపురం, డిసెంబర్ 12 : రక్తహీనతతో బాధపడుతున్న బేల మండలం పోపర్ గ్రామానికి చెందిన కనకే రేణుకకు గురువారం యువకుడు రక్తదానం చేసి మానవత్వాన్ని చాటుకున్నాడు. రేణుక తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ రిమ్స్ దవాఖానలో చేరింది. ఏబీ నెగిటివ్ రక్తం అవసరం కాగా సాంగిడి గ్రామానికి చెందిన యువకుడు గణేశ్ బ్లడ్ బ్యాంకులో రక్తదానం చేశారు. ఇక్కడ సామ రూపేష్ రెడ్డి, శంభు, కుటుంబ సభ్యులు కనకే అరుణ్ ఉన్నారు.

ముథోల్ ఎస్ఐగా సంజీవ్

ముథోల్, డిసెంబర్, 12 : ముథోల్ ఎస్ఐగా కే సంజీవ్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇంతకముందు ఈయన నిర్మల్ టౌన్‌లో ఎస్ఐగా విధులు నిర్వహించి బదిలీపై ముథోల్‌కు వచ్చారు. విధుల్లో ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★త్రినేత్ర హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను, చంటిపిల్లలను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం కలదు. జీతం: 18K. 8520980099 / 8520874499.
NT-338978-All

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన

నమస్తే తెలంగాణ

క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం

4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే

ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే

3+1 స్కీం కలదు

ప్రకటనల విభాగం...

GST 5% వర్తించును

మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679

నిర్మల్: 91827 77671, 91827 77677

పత్తి కొనుగోళ్ల నిలిపివేత

బోథ్, డిసెంబర్ 12 : బోథ్ మండల పరిధిలోని జిన్నింగ్ ఫ్యాక్టరీల్లో సీసీఐ ఆధ్వర్యంలో చేపడుతున్న పత్తి కొనుగోళ్లను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు మార్కెట్ కమిటీ ప్రత్యేక శ్రేణి కార్యదర్శి విఠల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 13 నుంచి 17వ తేదీ వరకు రాఘవేంద్ర జిన్నింగ్ ఫ్యాక్టరీల్లో, 14 నుంచి 15 వరకు స్వప్న, సాయిదత్త జిన్నింగ్ ఫ్యాక్టరీల్లో కొనుగోళ్లు ఉండవని పేర్కొన్నారు.

బోథ్, డిసెంబర్ 12 : సొనాలలోని గురుసాహెబ్ చందా జిన్నింగ్ ఫ్యాక్టరీలో శుక్రవారం నుంచి ఈనెల 15 వరకు పత్తి కొనుగోలు నిలిపివేస్తున్నట్లు బోథ్ మార్కెట్ కమిటీ ప్రత్యేక శ్రేణి కార్యదర్శి విఠల్ ఒక ప్రకటనలో తెలిపారు. జిన్నింగ్ ఫ్యాక్టరీల్లో పత్తి నిల్వలు అధికంగా ఉన్నందున తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు పేర్కొన్నారు. రైతులు సహకరించాలని కోరారు.

పెండింగ్ బిల్లులు విడుదల చేయాలి

ఎదులాపురం, డిసెంబర్ 12: మధ్యాహ్న భోజన కార్మికులకు పెండిగ్‌లో ఉన్న వేతనాలు, బిల్లులు వెంటనే విడుదల చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు లింగాల చిన్నన్న డిమాండ్ చేశారు. గురువారం ఆదిలాబాద్‌లోని సుందరయ్య భవనంలో మాట్లాడుతూ, ఈ నెల 16, 17న కలెక్టరేట్ ఎదుట ధర్నా చేపడతామన్నారు. 48 గంటలపాటు పాఠశాలల్లో తాత్కాలికంగా వంటలను బంద్ చేయనున్నట్లు పేర్కొన్నారు. ఎలాంటి షరతులు లేకుండా బ్యాంక్ ద్వారా రుణాలు ఇవ్వాలన్నారు.

వేలం పాటలో రూ.4.80 లక్షలు ఆదాయం

ఎదులాపురం,డి సెంబర్ 12: మద్యం, దేశీదారు అక్రమ రవాణా తదితర కేసుల్లో పట్టుబడ్డ వాహనాలకు ఎక్సైజ్ శాఖ అధికారులు గురువారం ఆబ్కారీ శాఖ కార్యాలయంలో నిర్వహించిన వేలం పాటకి రూ.4.80 లక్షల ఆదాయం వచ్చిందని ఎక్సైజ్ సీఐ విజయేందర్ తెలిపారు. దరఖాస్తు చేసుకున్న బిడ్డర్లను పిలిచి వారి సమక్షంలో వేలం పాట నిర్వహించారు. మొత్తం 14 వాహనాలకు ఎక్సైజ్ సూపరింటెండెంట్ హిమశ్రీ ఆధ్వర్యంలో వేలం పాట నిర్వహించారు. వీటిలో రన్నింగ్ కండీషన్లో ఉన్న వాటికి, తుక్కు కింద వెళ్లే వాటికి వేర్వేరుగా బిడ్డింగ్‌ను ఆహ్వానించినట్లు ఎక్సైజ్ సూపరింటెండెంట్ హిమశ్రీ తెలిపారు. కార్యక్రమంలో అబ్కారీ సిబ్బంది పాల్గొన్నారు.

లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

ఎదులాపురం/నిర్మల్ అర్బన్, డిసెంబర్ 12: ఈనెల 14న అన్ని కోర్టు ప్రాంగణాల్లో నిర్వహించే జాతీయ లోక్ అదాలత్‌ను ప్రతి ఒక్క కక్షిదారు సద్వినియోగం చేసుకోవాలని ఆదిలాబాద్, నిర్మల్ ఎస్పీలు గౌష్ ఆలం, ఎస్పీ జానకి షర్మిల వేర్వేరు ప్రకటనల్లో పేర్కొన్నారు. కక్షిదారులకు జాతీయ లోక్ ఆదాలత్ సువర్ణావకాశమన్నారు. చిన్న చిన్న కేసులతో కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని వృథా చేసుకోకుండా న్యాయవ్యవస్థ అందించిన ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.

రామానుజన్ జయంతి

ఎదులాపురం, డిసెంబర్12: గణిత మేధావి రామానుజన్ అని సామాజిక కార్యకర్త ముడుపు మౌనిష్ రెడ్డి అన్నారు. రామానుజన్ జయంత్యుత్సవాల్లో భాగంగా తెలంగాణ గణిత ఫోరం ఆధ్వర్యంలో గురువారం జిల్లాస్థాయి మాథ్స్ టాలెంట్ టెస్ట్, ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. జిల్లా విద్యాశాఖాధికారి ప్రనీత, సామాజిక కార్యకర్త ముడుపుమౌనిష్ రెడ్డి అతిథిగా హాజరయ్యారు. ప్రతిభా పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఇక్కడ విద్యాశాఖ అధికారులు నర్సయ్య, సోమయ్య, సుదర్శన్, రఘురమణ, గిరీష్, యాదగిరి, తెలంగాణ గణిత ఫోరమ్ అధ్యక్షుడు దిలీప్ రెడ్డి, కిషన్ ఉన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

జైనథ్, డిసెంబర్ 12 : ఆదిలాబాద్ మాజీ స్పినింగ్ మిల్ చైర్మన్ పూండ్రు ఆశారెడ్డి భార్య పూండ్రు విజయలక్ష్మి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. గురువారం విషయం తెలుసుకున్న డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఇక్కడ పీ వెంకట్ రెడ్డి, పీ అశోక్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ జగదీష్‌రెడ్డి, అశోక్ రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి ఉన్నారు.

సఖీ కేంద్రాన్ని తనిఖీ చేసిన అదనపు కలెక్టర్

నిర్మల్ చైన్‌గేట్, డిసెంబర్ 12: నిర్మల్ పట్టణంలోని సఖీ కేంద్రాన్ని గురువారం అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ తనిఖీ చేశారు. కేంద్రంలోని రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ సఖీ కేంద్రంలో అందిస్తున్న సేవలను తెలుసుకున్నారు. బాధిత మహిళలకు సఖి సేవలను నిస్వార్థంగా అందించాలని సూచించారు. సఖీ పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సీడీపీవో నాగమణి, ఏసీడీపీవో నాగలక్ష్మి, వైద్యురాలు సౌమ్య, సూపర్‌వైజర్ విజయగౌరి, డీసీపీవో మురళి, సైడ్స్ ఎన్జీవో డైరెక్టర్ సురేందర్, సఖీ సిబ్బంది ఉన్నారు.

కారు,బైక్ ఢీకొని తీవ్రగాయాలు

దిలావర్‌పూర్ డిసెంబర్ 12 : నిర్మల్, బైంసా 61వ జాతీయ రహదారిపై మండలంలోని న్యూలోలం సమీపంలో గురువారం రాత్రి కారు, బైక్ ఢీకొనగా ఒకరికి తీవ్రగాయాలయ్యాయి. దిలావర్‌పూర్ ఎస్ఐ సందీప్ తెలిపిన వివరాల ప్రకారం, బైంసా నుంచి నిర్మల్ వైపునకు టీఎస్18 యూడీ 3115 నంబర్ గల కారు, సారంగపూర్ మండలంలోని బీరవెల్లి వైపు నుంచి బైంసా వైపునకు వెళ్తున్న టీఎస్ 18డీ.5156 నంబర్ గల బైక్‌ను ఢీకొన్నది. దీంతో బైక్ నడుపుతున్న గడ్డం గణేశ్ (35) కాలు విరిగి, తీవ్రగాయాలయ్యాయని తెలిపారు. గణేశ్‌ను 108లో నిర్మల్ ప్రభుత్వ దవాఖానకు తరలించారు. ఈ మేరకు కేసునమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

సకాలంలో సిలబస్ పూర్తి చేయాలి

తాంసి, డిసెంబర్ 12 : సైన్స్ ప్రాక్టికల్స్, సెలబస్ సకాలంలో పూర్తి చేయాలని జిల్లా ఇంటర్మీడియట్ విద్య అధికారి రవీందర్ అధ్యాపకులకు సూచించారు. గురువారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పిల్లల హాజరు శాతం పరిశీలించారు. ఇక్కడ కళాశాల ప్రిన్సిపల్ సుదర్శన్, అధ్యాపకులున్నారు.

నాణ్యమైన భోజనాన్ని అందించాలి

ముథోల్, డిసెంబర్, 12 : విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని డీఈవో రామారావు అన్నారు. గురువారం ముథోల్‌లోని సాంఘీక సంక్షేమ గురుకుల కళాశాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వంట గది, స్టోర్ రూం పరిశీలించి డైట్ చార్జెస్ గురించి అడిగి తెలుసుకున్నారు. ఇక్కడ ఎంఈవో రమణ రెడ్డితో పాటు తదితరులున్నారు.

కేజీబీవీ పాఠశాల సందర్శన

సోన్, డిసెంబర్ 12 : సోన్ మండల కేంద్రంలోని నూతన నిర్మించిన కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయాన్ని గురువారం పంచాయతీరాజ్‌శాఖ ఈఈ అశోక్, డిప్యూటీ ఈఈ గంగాధర్ గౌడ్ సందర్శించారు. పాఠశాల చివరి దశలో ఉన్నందున మిగిలిన పనులు త్వరతగతిన పూర్తి చేయాలని కోరారు. ఈయన వెంట ఏఈ అంజనీకుమార్ పాల్గొన్నారు.

డ్రగ్స్‌పై విద్యార్థులకు అవగాహన

నిర్మల్ చైన్‌గేట్, డిసెంబర్,12: నిర్మల్ పట్టణంలోని వాసవి పాఠశాలలో గురువారం విద్యార్థులకు డ్రగ్స్‌పై అవగాహన కల్పించారు. యువత మేలుకో ఎన్జీవో ఫౌండర్ చాట్లపల్లి పురుషోత్తం అవగాహన కల్పించారు. ఇక్కడ విద్యాసంస్థల కరస్పాండెంట్ పోతారెడ్డి, ప్రిన్సిపాల్ రాజ్‌కుమార్ తదితరులున్నారు.

సర్కారుపై ఎస్ఎస్ఏ ఉద్యోగుల తిరుగుబాటు

- కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీని నెరవేర్చాలని డిమాండ్
- నిరవధిక సమ్మెకు దిగిన కాంట్రాక్ట్ ఉద్యోగ, ఉపాధ్యాయులు
- జిల్లాలో 659 మంది ఉద్యోగులు విధులకు దూరం

ఆర్డీవో కార్యాలయం ఎదుట నిరవధిక దీక్ష చేస్తున్న ఎస్ఎస్ఏ ఉద్యోగులు

నిర్మల్ అర్బన్, డిసెంబర్ 12 : సమగ్ర శిక్ష ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ కాంట్రాక్ట్ ఉద్యోగులు కాంగ్రెస్ సర్కారుపై తిరుగుబాటు చేస్తూ ఆందోళన బాట పట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఉద్యోగుల సమస్యలు పరిష్కరించి వారందరినీ రెగ్యులర్ చేస్తానని గతేడాది నవంబర్ 18 సీఎం రేవంత్ రెడ్డి ఉద్యోగులకు హామీ ఇచ్చారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే తమ సమస్యలు పరిష్కారం అవుతాయనుకున్నారు. అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తవుతున్నా ఇచ్చిన హామీని అమలు పర్చకపోవడంతో ఉద్యోగులు తీవ్ర నిరాశకు గురయ్యారు. దీంతో రాష్ట్ర వ్యాప్త సమ్మె పిలుపులో భాగంగా మంగళవారం నుంచి ఉద్యోగులు సమ్మెకు దిగారు. జిల్లాలో దాదాపు 659 మంది కాంట్రాక్ట్ ఉద్యోగులు సమగ్ర శిక్షలో విధులు నిర్వహిస్తున్నారు. సమగ్ర శిక్ష ఉద్యోగులు సమ్మె చేయడంతో వివిధ కార్యాలయాల్లో పనులు నిలిచిపోగా, యూఆర్ఎస్, కేజీబీవీ పాఠశాల, కళాశాలల్లో విద్యాబోధన నిలిచిపోయింది. పరీక్షలు రాసే పదోతరగతి, ఇంటర్మీడియట్ విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు.

జీతం సరిపోవడం లేదు

నేను 15 సంవత్సరాలుగా సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ ఉద్యోగంలో డాటా ఎంట్రీ ఆపరేటర్‌గా విధులు నిర్వహిస్తున్నాను. సమాన పనికి సమాన వేతనం ద్వారా నాకు రూ.32వేల జీతం రావాల్సి ఉంది. కాని నాకు ప్రస్తుతం రూ.19 వేలు వస్తున్నాయి. ఈ జీతం కు టుంబ పోషణ, ఇద్దరు పిల్లల చదువులకు సరిపోవడం లేదు. పెరిగిన ధరలతో వచ్చే జీతం సరిపోక ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నాం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి మా ఇబ్బందులను తీర్చాలి.

-కే సాగర్, డాటా ఎంట్రీ ఆపరేటర్ (నిర్మల్)

ప్రభుత్వం పంతం వీడాలి.

విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం పంతం వీడాలి. ఇచ్చిన హామీని నెరవేరుస్తారని ఏడాది పాటుగా ఎదురు చూశాం. హామీని నెరవేర్చకపోవడంతో నిరవధిక సమ్మెకు దిగాం. దీంతో నిర్మల్ జిల్లాలోని 18 కేజీబీవీల్లో విద్యాబోధన నిలిచిపోయింది. విద్యార్థుల భవిష్యత్తుకు ఎలాంటి ఆటంకం లేకుండా చదువులు సాఫీగా సాగేలా మా డిమాండ్లను తక్షణమే నెరవేర్చాలి.

-నవిత, ఎస్వో కేజీబీవీ లక్ష్మణ్‌చాంద

ఎన్నికల హామీని ప్రభుత్వం నెరవేర్చాలి

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లోకి రాగానే సమగ్ర శిక్ష ఉద్యోగుల డిమాండ్లను అన్నింటినీ పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అధికారంలోకి రాగానే ఇచ్చిన హామీలను నెరవేర్చాల్సిన ప్రభుత్వం విస్మరించడంతో మళ్లీ రోడ్డెక్కాల్సిన పరిస్థితి తలెత్తింది. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదవుతున్నా మా సమస్యలు పరిష్కారం కాలేదు. సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలి.

-పాకాల గీతారాణి, సీఆర్టీ (నిర్మల్)

డిమాండ్ల పరిష్కారానికి మానవహారం

నిర్మల్ అర్బన్, డిసెంబర్ 12 : సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ ఉద్యోగులు తమ డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ నిర్మల్ పట్టణంలోని ఆర్డీవో కార్యాలయం ఎదుట చేపట్టిన నిరవధిక సమ్మె గురువారం నాటికి మూడో రోజుకు చేరుకుంది. సమ్మెకు పీఆర్‌టీయూ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు యాటకారి సాయన్న, యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు దాసరి శంకర్ మద్దతు తెలిపారు. సమ్మెలో భాగంగా ఉద్యోగులు జాతీయ రహదారిపై మానవ హారం చేపట్టి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు తెలిపారు. దీంతో జాతీయ రహదారిపై వాహనాలు నిలిచి ప్రజలు ఇబ్బందులు పడ్డారు. ఇక్కడ రాజారత్నం, ఫిరోజ్, గజేందర్, నవిత, జ్యోతి, వీణ, రామ్, నరేశ్, అపర్ణ, తదితరులున్నారు.

జాతీయ రహదారిపై మానవ హారం చేసిన సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ ఉద్యోగులు

పోలింగ్ కేంద్రాల వద్ద సౌకర్యాలు కల్పించాలి

తాంసి, డిసెంబర్ 12 : స్థానిక సంస్థల ఎన్నికల్లో మండలంలోని అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద సౌకర్యాలు కల్పించాలని బీఆర్ఎస్ పార్టీ యువ నాయకులు రజినీకాంత్ రెడ్డి, సీపీఐ చిలుక దేవదాస్, బీజేపీ సామ సంతోష్ రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన అన్ని పార్టీల నాయకులతో గ్రామపంచాయతీ వార్డుల వారీగా పోలింగ్ కేంద్రాల సమావేశం నిర్వహించారు. స్థానిక సంస్థల ఎన్నికలకు రాజకీయ నాయకులు సహకరించాలని అధికారులు కోరారు. పోలింగ్ కేంద్రాల వద్ద తాగునీటి వసతితోపాటు, వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచాలన్నారు. ఈ సమావేశంలో ఎంపీడీవో మోహన్ రెడ్డి, తహసీల్దార్ లక్ష్మి, ఎంపీవో లింగయ్య నాయకులు ఉత్తం, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

ముథోల్, డిసెంబర్, 12 : స్థానిక పంచాయతీ ఎన్నికల్లో పోలింగ్ కేంద్రాలు, వార్డు వివరాలను వివిధ రాజకీయ పార్టీల నాయకులతో ప్రత్యేక సమావేశం ఎంపీడీవో శివ కుమార్ నిర్వహించారు. గురువారం మండల కేంద్రమైన ముథోల్‌లోని మండల పరిషత్ కార్యాలయంలో 19 పంచాయతీల వార్డుల పోలింగ్ బూత్ జాబితాను పరిశీలన చేపట్టారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ఉన్నతాధికారుల మేరకు అన్ని రాజకీయ నాయకులతో సమావేశం ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ నిజాముద్దీన్, నాయకులు కోరి పోతన్న, రావుల శ్రీనివాస్, అజీజ్, కిషన్, కాసరం శ్రీకాంత్, బాలు తదితరులు పాల్గొన్నారు.

దిలావర్‌పూర్ డిసెంబర్ 13: స్థానిక సంస్థల ఎన్నికల కోసం ఏర్పాటు చేసిన పోలింగ్ స్టేషన్లపై అభ్యంతరాలుంటే తమకు సూచించాలని ఎంపీడీవో అరుణ అన్నారు. గురువారం మండల కేంద్రమైన దిలావర్‌పూర్ మండల పరిషత్ కార్యాలయంలో వివిధ పార్టీల నాయకులతో కలిసి సమావేశం నిర్వహించారు. 12 పంచాయతీల్లో ఏర్పాటు చేసిన ప్రభుత్వ పాఠశాలలు, పంచాయతీల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ స్టేషన్ల వివరాలను ఆయా పార్టీలకు చెందిన నాయకులకు అందించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు అరుణ్, కోడె నవీన్, వివిధ పార్టీల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

పోలీసుల అదుపులో వన్యప్రాణి నిందితుడు

కడెం,డిసెంబర్12 : వన్యప్రాణిని హతమార్చిన నిందితుడిని గురువారం అటవీ శాఖ అధికారులు అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేశారు. డీఆర్‌వో ప్రకాశ్ మాట్లాడుతూ, ముందస్తు సమాచారం మేరకు కడెం మండలంలోని ఉడుంపూర్ అటవీ శాఖ అధికారులు మండలంలోని కల్లెడ గ్రామంలో గురువారం రాయ అంకులు ఇంటిలో తనిఖీ చేయగా సుమారు 5 కిలోల మాంసం లభించింది. అతడిని విచారించగా నేరాన్ని అంగీకరిస్తున్నానని, తనతో పాటు ఇంకా ఇద్దరు సీపెల్లి భీమన్న, మాక రెడ్డి ఉన్నారని తెలిపాడు. నేరం జరిగిన చోటికి తీసుకొని వెళ్లగా వారు కరెంట్ తీగతో వల వేసి చంపినట్లు ఒప్పుకున్నారు. అక్కడ మిగతా మాంసం

దస్తురాబాద్ : అటవీ శాఖ అధికారులతో అదుపులో నిందుతుడు

లభించింది. ఇందులో బీట్ అధికారులు ప్రసాద్, సరిత, బేస్ క్యాంపు సిబ్బంది ఉన్నారు.

108 సౌకర్యం అందుబాటులోకి తేవాలి

ఖానాపూర్ టౌన్, డిసెంబర్ 12 : నియోజక వర్గం కేంద్రంలో 108 అంబులెన్స్ సౌకర్యాన్ని అందుబాటులోకి తేవాలని గురువారం బీఆర్ఎస్వీ నాయకుడు సుద్దాల మహిపాల్ ఆధ్వర్యంలో నాయకులు ఆర్ఐకి వినతి పత్రం అందజేశారు. అత్యవసర వాహనానికి రిపేర్ చేయించడం, నూతన వాహనం కేటాయించడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని వారు ఆరోపించారు. మారు మూల గ్రామస్తుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ప్రజలకు 108 సేవలు అందుబాటులోకి తేవాలని వినతి పత్రంలో కోరారు. కార్యక్రమంలో మునుగూరి ప్రణిత్, అర్షద్, గంధం లాజర్, సాయి కృష్ణ, గాజుల అజయ్, చుక్కల నరేశ్, సంజయ్ వంశీ, దయాకర్ తదితరులున్నారు.

ఆర్ఐకి వినతిపత్రం అంజేస్తున్న బీఆర్ఎస్వీ నాయకులు

ఘనంగా వార్షికోత్సవం

పల్లకీకి పూజలు చేస్తున్న భక్తులు

బేల, డిసెంబర్ 12: శ్రీ పరమహంస సద్గురు పూలాజీబాబా ధ్యాన మందిరం 20వ వార్షికోత్సవం జూనోనిలో గురువారం ఘనంగా జరుపుకున్నారు. గ్రామస్తులు, శ్రీపూలాజీ బాబా శిష్యులు గ్రామంలో బాబా పల్లకీతో శోభాయాత్ర నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీ సిద్దేశ్వర్ సంస్థాన్ పట్నాపుర్ అధ్యక్షుడు కేశవ్ ఇంగులే హాజరయ్యారు. ఇక్కడ ధ్యాన కేంద్రం అధ్యక్షుడు గుర్నులే సురేశ్, వామన్ ఇంగులె, మాజీ సర్పంచ్ వాడయ్ వివేక్, దీపక్ షిండే, మురళీధర్, సంతోష్, రితేశ్ ఉన్నారు.

ప్రజా భద్రతకే కార్డన్ సెర్చ్

లక్ష్మణచాంద, డిసెంబర్ 12 : ప్రజాభద్రత కోసమే కార్డన్ సెర్చ్ నిర్వహిస్తున్నామని డీఎస్పీ ప్రభాకర్ తెలిపారు. గురువారం మండలంలోని పార్‌పెల్లి, పార్‌పెల్లి తండాల్లో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగాంలో భాగంగా కార్డన్ సెర్చ్ నిర్వహించారు. డీఎస్పీ ప్రభాకర్ మాట్లాడుతూ, ప్రజాభద్రతా తనిఖీల్లో భాగంగా కార్డన్ సెర్చ్ నిర్వహిస్తున్నామన్నారు. సీసీ కెమెరాల ప్రాధాన్యతను వివరించారు. సరైన ధ్రువపత్రాలు లేని 50 ద్విచక్ర వాహనాలను పట్టుకుని జరిమానా విధించారు. పార్‌పెల్లి తండాలోని భూక్యా రమాబాయి ఇంట్లో అక్రమంగా నిల్వ ఉంచిన 5 కిలోల నల్లబెల్లం, 500 గ్రాముల పటిక లభించడంతో కేసు నమోదు చేశారు. కార్యక్రమంలో సీఐ నవీన్‌కుమార్, ఎస్ఐ సుమలత, మామడ ఎస్ఐ సందీప్, సోన్ ఎస్ఐ గోపి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

జాడలేని పశు వైద్యుడు

- పశువులకు అందని వైద్యం
- ఇబ్బందుల్లో పశువుల యజమానులు

కుభీర్, డిసెంబర్ 12 : మండలంలోని పల్సి గ్రామంలోని ప్రభుత్వ పశు వైద్య కేంద్రం వైద్యుడు విధులకు రావడం లేదని గ్రామస్తులు, పశువుల యజమానులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతిరోజూ పశువులకు రోగాలు వచ్చిన పశువులను తీసుకుని కేంద్రానికి వస్తే కేంద్రం తెరిచే ఉంటుంది కానీ వైద్యుడి జాడ లేదని పేర్కొంటున్నారు. పల్సితో పాటు చుట్టు పక్కల గ్రామాలైన సొనారి, గోడాపూర్, హంపోలి, సిర్పెల్లి, పల్సి తండాలు, రంజని, రంజని తాండ, పార్డి(కె), కుప్టి, వర్ని తదితర గ్రామాల నుంచి వచ్చే రైతులకు నిరాశే ఎదురవుతోంది. మధ్యాహ్నం వరకు వేచి చూసి పశువుల యజమానులు ఇంటి ముఖం పడుతున్నారు. రెండు మూడు నెలల క్రితం బదిలీపై వచ్చిన వైద్యుడు

పశు వైద్య కేంద్రంలో ఖాళీగా దర్శనమిస్తున్న కుర్చీ

పశు వైద్యశాల ఎదుట పశువులతో వైద్యుడి కోసం వేచి చూస్తున్న రైతులు

నిర్వాకం వల్ల పశువులను అమ్ముకునేందుకు సిద్ధమవుతున్నారని పలువురు గురువారం పశువైద్య కేంద్రం ఎదుట ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి పశువైద్యాధికారి విధులకు హాజరయ్యేలా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. ఈవిషయమై ఆ శాఖ జిల్లా అధికారి బలీగ్ అహ్మద్‌ను ఫోన్లో సంప్రదించగా క్యాంపెయిన్స్ కొనసాగుతున్నాయన్నారు. అయినప్పటికీ ఏ ఊరుకి వెళ్లింది, ఎప్పుడు వస్తారో టైంను బోర్డుపై రాసి వెళ్లాలని తెలిపారు.

వర్క్ ఫ్రం హోమ్ పేరిట మోసం

- టెలిగ్రామ్‌లో మెస్సేజ్ లింక్‌ను క్లిక్ చేసిన యువకుడు • మూడు రోజుల్లోనే రూ.9 లక్షలు నష్టపోయిన బాధితుడు
- చివరకు సైబర్ క్రైమ్‌కు ఫిర్యాదు

ఎదులాపురం, డిసెంబర్ 12 : ఆదిల